- 14 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఓలాలో వెయ్యికి పైగా ఉద్యోగాల కోత!
- రాజస్థాన్‌లో సింగేణి విద్యుత్తు ప్లాంట్లు
- కేంద్ర బకాయిలపై చట్టపర చర్యలు: జార్ఖండ్
- వెయిటింగ్ లిస్ట్ ప్యాసింజర్లకు జనరల్ బోగీలే

-లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 4.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 268 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి


మంగళవారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 6-23. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి పగలు 3-17 వరకు. నక్షత్రం: భరణి రాత్రి 2-37 వరకు. వర్జ్యం: పగలు 1-20 నుంచి పగలు 2-49 వరకు. రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 4-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-55 నుంచి ఉదయం 9-42 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-14 నుంచి రాత్రి 12-03 వరకు. అమృతకాలం: రాత్రి 10-11 నుంచి రాత్రి 11-40 వరకు. పూర్వాభాద్ర కార్తె.





- సర్కారువారి మాట..

## సాగుకు సరిపడా నీళ్లు ఉన్నయ్!



యాసంగి పంటలకు వచ్చిన ఇబ్బందేం లేదు

కలెక్టర్లతో చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

› 2

## మరి పొలాలు ఎందుకు ఎండుతున్నయ్?

సూర్యాపేట జిల్లాలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామంలో ఎండిన వరి పంటను మేతగా మేస్తున్న గొర్రెలు

# కోతకు ముందే మేతకు!

## మునుపెన్నడూ లేని వానలు, వరదలతో పొంగిపొర్లిన అన్ని ప్రాజెక్టులు

## అయినా అడుగంటిన జలాశయాలు.. నీరందక ఎండుతున్న పొలాలు

- రాష్ట్రవ్యాప్తంగా నిరుడు సాధారణం కన్నా అధిక వర్షపాతం
- అక్టోబర్ చివరి వరకు నదుల్లో కొనసాగిన వరద ప్రవాహాలు
- 110 రోజులు గోదావరికి వరద.. 4,200 టీఎంసీల రాక
- ఏకంగా 850 టీఎంసీల కృష్ణా నదీ జలాలు సముద్రంపాలు
- అయినా వేసవికి ముందే అడుగంటిన అన్ని జలాశయాలు
- కాళేశ్వరం నీటి వ్యవస్థను వాడుకోలేనందుకే ఈ దుస్థితి
- నీటి నిర్వహణలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రణాళికలకే పరిమితం.. బోర్డును, ఏపీని అడ్డుకోలేని అశక్తత
- సాగునీరు అందక రాష్ట్రవ్యాప్తంగా ఎండుతున్న పొలాలు
- రోడ్డెక్కుతున్న రైతులు.. నీళ్లిచ్చి ఆదుకోవాలని ఆర్తనాదాలు

*రాష్ట్రమంతా విస్తారంగా వానలు.. పలు జిల్లాల్లో వరదలు.. అటు కృష్ణా, ఇటు గోదావరి బేసిన్‌లలో ఎగువనుంచి ముంచెత్తిన వరద.. ప్రాజెక్టుల్లో గరిష్ఠంగా ఇన్‌ఫ్లో.. ఇంత జలసమృద్ధితో కనీసం రెండు పంట సీజన్లకైనా సునాయాసంగా నీళ్లందించవచ్చు. కానీ అధికారంలో ఉన్నది కాంగ్రెస్! ఉన్ననీటినీ ఒడిసి పట్టుకోలేని దైన్యం దానిది. పక్క రాష్ట్రం పట్టుకుపోతుంటే అడ్డుకోలేని అశక్తత దానిది. ఫలితంగా చెరువుల్లో, చేన్లలో నీళ్లులేవు. కండ్లముందే పంటలు ఎండుతుంటే.. కోతకు ముందే పశువులకు మేతగా వదిలేస్తున్న దౌర్భాగ్యమిది! ఎవరి పాపమిది? ఎక్కడి శాపమిది?*

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో నిరుడు వానకాలంలో సాధారణం కన్నా 97 శాతం అత్యధిక వర్షపాతం నమోదైంది. కృష్ణా, గోదావరి, మూసీ, మానేరు, మున్నేరు తదితర నదులన్నీ ఉప్పొంగి ప్రాజెక్టులు పొంగిపొర్లాయి. ఇక సాగునీటికి ఢోకా లేదని రైతాంగంలో ఆశాభావం వ్యక్తమైంది. ఆయకట్టుకు తగినంత నీరందుతుందని మురిసిపోయింది. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. ఎటుచూసినా పంటలు ఎండుతున్న దయనీయత › 5వ పేజీలో

## రైతు బీమాకు కిస్తీ కట్టలేదు

- ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించని సర్కారు
- 750 కోట్లకుపైగా బకాయిలు పెండింగ్
- రాష్ట్రంలో 2 వేలకు పైగా అన్నదాతల కుటుంబాలకు అందని బీమా పరిహారం
- కాంగ్రెస్ పాలనలో రోజుకో రైతు మృతి
- ఛిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు
- ఆపత్కాలంలో ఆదుకోని రైతుబీమా

హైదరాబాద్, మార్చి 3(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు పాలనలో కష్టనష్టాలతో బతుకీడుస్తున్న రైతులకు ఎలాగో ఫాయిదా లేదు.. చివరికి మరణించిన రైతుల కుటుంబాలకు కూడా భరోసా దక్కడం లేదు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో అకాలమరణం చెందిన రైతుల కుటుంబాలకు రైతుబీమా పథకం కింద రూ.5 లక్షల పరిహారం › 5వ పేజీలో

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక..

వరంగల్, మెదక్ జిల్లాల్లో బలవన్మరణాలు › 5

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 440**

## సాగునీటి కోసం రైతుల ధర్నా

సిద్దిపేట జిల్లాలో పురుగుమందు డబ్బాలతో రాస్తారోకో

మల్లన్నసాగర్ నీటి కోసం మూడు గంటలపాటు నిరసన › 2

- తెలంగాణ మళ్లీ దుబాయి బాట



సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలో గల్ఫ్‌కు బయల్దేరుతున్న మల్యాల బాబును పట్టుకుని రోదిస్తున్న కుటుంబం

# అవ్వా.. ఇల్లు పైలం!

ఇగ పల్లెల్లో వెల్లదీసుడు కష్టమే!.. ఈడనే బతుకుతమని పదేండ్లు ధైర్యముండె

ఇప్పుడంతా తెర్లమర్లయ్యింది.. పొలానికి నీళ్లు ఇస్తలేరు.. భరోసా వస్తలేదు

ఇంటిపట్టున ఉంటే అప్పులపాలవుడే.. కన్నీళ్లతో గల్ఫ్ బాట పట్టిన యువకుడు

*బొంబాయి- దుబాయి-బొగ్గుబాయి.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ బతుకు ఇదే. రాష్ట్రం ఆవిర్భవించాక వలస వెళ్లిన పల్లెలన్నీ మళ్లీ కళకళలాడినయ్. ఉత్తర తెలంగాణలో గల్ఫ్ గోస తగ్గింది. రివర్స్ వలసలతో పాలమూరు మురిసింది. మన పొలాల్లో పనుల కోసం ఉత్తరాది నుంచి వచ్చిన వలసకూలీలెందరో! పదేండ్లు రాజసంగా బతికిన తెలంగాణ పల్లెల్లో మళ్లీ ఇప్పుడు వలసల వలపోత మొదలైంది. ఉపాధి లేక, పంటలు పండక, అప్పులపాలై యువత గల్ఫ్ బాట పడుతున్నది. ధైర్యం సడలి, బతుకుదెరువు కోసం ఎడారి దేశాలవైపు చూస్తున్న మల్యాల బాబు లాంటి వాళ్లు ఎందరో!* › 8



## మూసీపై ఉద్యమిస్తం

- ఎన్నో ఏండ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం విచారకరం
- నలుగురు అన్నదమ్ములున్న కుటుంబానికి ఒక్కటే డబుల్ బెడ్‌రూం ఇస్తే ఎలా?
- బాధితులను కలుసుకొంటే పోలీసులు అడ్డుకోవడమేంది?
- ప్రభుత్వాన్ని నిలదీసిన హక్కుల నేత మేధాపాట్కర్ › 14



## 9:05 వరకు పరీక్షకు అనుమతి

- రేపటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్
- 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి.. › 14
- ఇంటర్ బోర్డు కార్యదర్శి వెల్లడి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 60 | 100 | 177 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 122 | 201 |

Conditions Apply.

Issued in the interest of consumers


# అక్రమాలకు ఎల్ఆర్ఎస్!

## ఖజానా నింపుకొనేందుకు కాంగ్రెస్ సర్కారు వింత వైఖరి

- ముందు వసూల్.. తర్వాత ఎంక్వైరీ!
- భూక్రమబద్ధీకరణతో 28 రోజుల్లో రూ.3 వేల కోట్ల ఆదాయానికి ప్లాన్
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల నుంచి 100% ఓపెన్ స్పేస్ చార్జీల వసూలు
- అక్రమమని తేలితే 90 శాతం ఫీజు వాపస్ చేస్తామంటూ వింత ప్రకటన
- ప్రభుత్వ తీరుపై ప్రజల విస్మయం



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 3 (నమస్తే తెలంగాణ): సామాన్యుల ఇండ్లను కూలుస్తూ చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అని చెప్తున్న ప్రభుత్వం.. తన ఖజానాను నింపుకొనేందుకు ఇప్పుడు అవే అక్రమాలకు తెరలేపింది. ప్రభుత్వ, సీలింగ్, చెరువులు.. ఏదైతేనేం! ప్లాట్లు ఎక్కడున్నా సరే.. భూక్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)లో వాటిని క్రమబద్ధం చేసుకొనేందుకు ముందుగానే ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించాలని కోరుతున్నది. ఆ తర్వాత క్షేత్రస్థాయి పరిశీలన చేసి అది అక్రమమని తేలితే సదరు స్థలాన్ని క్రమబద్ధం › 5వ పేజీలో

### ఎల్ఆర్ఎస్ నిబంధనలు..

- మార్చి 31లోపు చెల్లిస్తే ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ.
- ఒకవేళ దరఖాస్తును తిరస్కరిస్తే కట్టిన మొత్తంలో 10 శాతం తగ్గించి, మిగిలిన 90 శాతం తిరిగి చెల్లించనున్నారు.
- రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు పరిశీలించి, క్లియరెన్స్ ఇస్తేనే.. నీటివనరులకు 200 మీటర్ల లోపు ఉన్న ప్లాట్ల అప్లికేషన్లకు ప్రొసీడింగ్స్ జారీ అవుతాయి.
- 200 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉండే ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ నోటీసులు ఆటోమేటిగ్గానే జనరేట్ అవుతాయి. దాని ఆధారంగా 25% రాయితీ పొందవచ్చు.
- బిల్డింగ్ అనుమతులు తీసుకునే క్రమంలో ఓపెన్ స్పేస్ చార్జీలను ఎంపిక చేసుకునేవారికి రాయితీ వర్తించదు.

# నిధుల కోసం వెంపర్లాట

## 400 ఎకరాల టీజీఐఐసీ భూముల వేలానికి ప్రభుత్వం నిర్ణయం




- గచ్చిబౌలి స్థలం అమ్మకానికి ఏర్పాట్లు
- 20 వేల కోట్ల సమీకరణకు నిర్ణయం
- కన్సల్టెంట్ నియామకానికి టెండర్లు
- బిడ్ల దాఖలుకు 15వ తేదీ వరకు గడువు
- గతంలో అదే జాగను సర్కారు తనఖా
- ఖజానాలో కాసులు లేక ఆపసోపాలు
- విలువైన భూములను అందినకాడికి అమ్ముకునేందుకు సర్కారు యత్నం

హైదరాబాద్ , మార్చి 3(నమస్తే తెలంగాణ): అసంబద్ధ నిర్ణయాలతో, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు భూముల అమ్మకానికి తెరలేపింది. ఖజానాలో కాసులు లేక కటకటలాడుతున్న ప్రభుత్వం, ఎలాగైనా సొమ్ములు సమకూర్చుకునేందుకు విలువైన భూములను అడ్డికి పావుశేరుకు అమ్ముకునేందుకు సిద్ధమైనట్టు తెలుస్తున్నది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామం పరిధిలో టీజీఐఐసీకి చెందిన 400 ఎకరాల భూములను విక్రయించేందుకు యత్నిస్తున్నది. అంతర్జాతీయ స్థాయి లేఔట్‌ను › 6వ పేజీలో



## డామిట్.. కథ అడ్డం తిరిగింది!

- బెడిసికొట్టిన రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేత ప్లాన్!
- పాత దూతను తప్పిద్దామని ఇరుక్కున్న వైనం
- ఆధారాలతో సహా అధిష్ఠానానికి ఫిర్యాదు › 11
- ఉత్తరాది నుంచి వేరే ఇన్‌చార్జ్ కోసం ఎత్తుగడ
- మధ్యలో దూరి చక్రంతిప్పిన మరో కీలక నేత
- ఎత్తుల్ని పసిగట్టి ఆశల్ని తుంచేసిన అధిష్ఠానం
- కొత్త దూతను పంపి షాక్ ఇచ్చిన నాయకత్వం

## డిసెంబర్ నాటికి సీఎం మార్పు

- మీనాక్షికి రాహుల్ ఇచ్చిన టాస్క్ ఇదే
- క్యాబినెట్ నుంచే కొత్త సీఎం ఎంపిక
- అధిష్ఠానం సంకేతాలతోనే.. తన కుర్చీపై మంత్రులు కన్నేశారని రేవంత్ వ్యాఖ్యలు
- నలుగురు మంత్రుల వసూల్ దందా
- సీఎం, మంత్రులపై ఏలేటి వ్యాఖ్యలు › 11

## కర్ణాటకలో మళ్లీ కుర్చీలాట

› 7

- కాంగ్రెస్‌లో ముదిరిన నాయకత్వ పోరు
- డీకే ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ ఆపలేరు
- సీనియర్ నేత వీరప్ప మొయిలీ వ్యాఖ్యలు
- డిసెంబర్‌కల్లా డీకేనే సీఎం అన్న మరో ఎమ్మెల్యే
- హైకమాండ్‌దే తుది నిర్ణయం: సిద్ధరామయ్య


### ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ

## తుక్కు కింద అమ్మకానికి

- మళ్లీ వేలానికి సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం
- స్క్రాప్ అమ్మకానికి మరోసారి టెండర్లు
- నిరసనలతో గతంలో ప్రక్రియ నిలిపివేత
- 7 నుంచి ఆన్‌లైన్ టెండర్లకు సన్నాహాలు
- కేంద్రం నిర్వాకంపై కార్మికుల ఆగ్రహం




ఆదిలాబాద్, మార్చి 3(నమస్తే తెలంగాణ): ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం › 11వ పేజీలో



› 11

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా కొమురయ్య, శ్రీపాల్‌రెడ్డి

- కరీంనగర్, నల్లగొండ స్థానాల్లో గెలుపు
- కోదండరాం బలపర్చిన అభ్యర్థికి 24 ఓట్లు
- కొనసాగుతున్న 'గ్రాడ్యుయేట్' కౌంటింగ్